# వ్యక్తిగత సువార్త ప్రకటన

## Personal Evangelism

**పాఠ్యాంశము:** 1 పేతురు 3:13-22.

1. 1 పేతురు 1-3 అధ్యాయములు పూర్వ, పునర్వీక్షణము. చర్యను గ్రహించుటకు ఎడమ వరుస నుండి అడ్డముగా కుడి వరుసకు చదువుము

| **క్రొత్తజన్మ 1:1-5** | **సజీవ నిరీక్షణ** | **స్వాస్థ్యము**<br>అక్షయమైనది,వాడబారిది. |
|---|---|---|
| విశ్వాసము | యేసు ప్రత్యక్షత కొరకు నిరీక్షణ. 1:7 | విశ్వాసులైన క్రైస్తవులు, మెప్పు, మహిమ, ఘనత పొందుతారు 1:8. |
| క్రియ కొరకు మీ మనస్సులు సిద్ధపరచుట 1:13 | ఆశానిగ్రహులైయుండుడి | యేసు ప్రత్యక్షమైనప్పుడు మీకు తేబడు కృపయందు నిరీక్షణయుంచుడి. |
| మీరందరూ ఏకమనస్సులై ఒకరి సుఖ దుఃఖముల యందు ఒకరు పాలుపడి 3:8, 9. పేతురు తన పత్రికలో ఈ విషయము నొద్ద వ్యక్తి గత క్రైస్తవుని నుండి క్రీస్తు శరీరమైన సంఘము నందు ఇతర క్రైస్తవులతో కలసి పని | సహోదర ప్రేమగల వారును, కరుణాచిత్తులును, వినయ మనస్కులునై యుండుడి.<br>ఆశీర్వాదమునకు వారసులవుటకుమీరు పిలువబడితిరి గనుక కీడుకు ప్రతి కీడైనను దూషణకు ప్రతి దూషణయైనను చేయక దీవించుడి. | ఆశీర్వాదమునకు వారసులవుటకు మీరు పిలువబడితిరి.<br>“జీవమును ప్రేమించి మంచి దినములుచూడ గోరువాడు చెడ్డ దాని పలుకకుండ తన నాలుకను, కపటపు మాటలు చెప్పకుండ తన పెదవులను కాచుకొనవలెను” 3:10.“ప్రభువు కన్నులు నీతిమంతుల మీద... |

| | | |
|---|---|---|
| చేయుటకు విశ్వాసియైన అతను, ఆమె ఎలా లోబరచుకొంటారు అను వైపునకు తిరిగినాడు. | వారి అందమంతయు గడ్డి పువ్వువలె ఉన్నది. | ఉన్నవి” 3:12 |
| సర్వశరీరులు గడ్డిని పోలిన వారు 1:24 | మీ విశ్వాసము ఈ శోధనల చేత పరీక్షకు నిలిచినదై 1:7 | గడ్డి ఎండును దాని పువ్వును రాలును, అయితే ప్రభువు వాక్యము ఎల్లప్పుడును నిలుచును |
| నానావిధములైన శోధనలచేత, మీకు దుఃఖము కలుగు చున్నది. 1:6 | | క్రైస్తవులు క్రీస్తునందు విశ్వాస ముంచుతారు కాబట్టి ఈ శ్రమలు చెప్పనశక్యము మహిమాయుక్తమునైయుంటాయి. 1:8 |
| క్రైస్తవులు శ్రమపొందు సందర్భములు | ప్రభుత్వములకు లోబడుట | |
| 2:13-16 | | మీరిట్లు యుక్త ప్రవర్తనగలవారై అజ్ఞానముగా మాటలాడు మూర్ఖుల నోరు మూయుట దేవుని చిత్తము |
| 2:18-20 | మంచివారు ముష్కరులైన వారిని గౌరవిస్తూ యజమానులకు లోబడుట | మేలుచేసి బాధపడునప్పుడు మీరుసహించిన యెడల అది దేవునికి హితమగును. |
| | అవిశ్వాసియైన భర్తకు | సాధువైన, మృదువైన ఆమె గుణము |

| | | |
|---|---|---|
| 3:1-6 | క్రైస్తవ స్త్రీ లోబడియుండుట | నుండి ప్రవహించు పవిత్రత, మర్యాదగల ప్రవర్తన ద్వారా అతనిని మార్చ వెదకుట |
| 3:7 | **అటువలెనే** పురుషులారా, జ్ఞానము చొప్పున వారితో కాపురము చేయుడి | జీవమును కృపా వరములో మీ భార్యలు మీతోపాలివారైయున్నా రని యెరిగి, యెక్కువ బలహీనమైన ఘటమని భార్యను సన్మానించుడి. |
| 3:8-12 | **సంఘము, దేవుని కుటుంబము** సజీవ రాయి అయిన యేసు ద్వారా మనము దేవుని కొరకు ఎదుగుతాము. సజీవరాళ్ళవలె మనము ఆత్మ సంబంధమైన మందిరముగా కట్ట బడుదుము 2:4-5 | క్రైస్తవులు మన రక్షణలో ఎదుగుచుండగా మంచి జీవిత ఆశీర్వాదమును మనము స్వతంత్రించు కొంటాము మరియు "ప్రభువైన యేసు నిత్య రాజ్యములో ప్రవేశము కొరకు" ఓపికతో ఎదురు చూస్తాము 2 పేతురు 2:11. |
| 3:13-22 | మన నిరీక్షణను గూర్చి ఇతరులకు చెప్పుటకు క్రైస్తవులు ధైర్యము కలిగి ఉంటారు. | వారు భయపడు వాటికి మనము భయపడము. మనము పిరికి వారము కాము 3:14. |

**2. ఉపోద్ఘాతము.**

పేతురు ఈ రెండు పత్రికలను "మీకు జ్ఞాపకము చేసి, నిర్మలమైన మీ మనస్సులను రేపుటకు" 2 పేతురు 3:1 వ్రాశాడను సంగతి మనము మర్చిపోకూడదు. ప్రత్యేకమైన మాటల యొక్క అసలు అర్థము కొరకు దయచేసి ఉపోద్ఘాతమును పునర్ వీక్షించండి. మనస్సు అను మాట సాధారణముగా nous అను గ్రీకు మాటనుండి తర్జుమా చేయబడినది. దాని అర్థము "ప్రతిబింబింపచేయు అంతర్వివేకము యొక్క ఆసనం, గ్రహణ శక్తి మరియు అర్థమును గ్రహించుట యొక్క నిర్వాహణ సామర్థ్యము కలిగి ఉండుట"- W. E. Vines Dictionary. 2 పేతురు 3:1లో "మనస్సు" dianoia నుండి తర్జుమా చేయబడినది. దీని అర్థము మసస్సును ఆలోచించునట్లు ఉప యోగిం చుట లేక మనస్సులో నేర్చుకొన్న దానిపై సంధానకర్తగా వ్యవహరించుట. ఆ విధముగా ఇది, నేర్చుకొనుట, గ్రహించుట మరియు నైతిక ప్రతిబింబము యొక్క పనిని తెలియ జేస్తుంది. గ్రహీతలకు ఇంతకు ముందే ఏమి తెలుసో దానిని గూర్చి వారి మనస్సులను రేపుటకు మరియు వారు దేనియందు స్థిరముగా స్థాపింపబడిరో దానిని గూర్చి రేపుటకు పేతురు వ్రాశాడు (2 పేతురు 1:12; 3:17). మత వ్యాపారస్తులు, నాస్తిక అపహాసకులు యొక్క దాడిని గూర్చి వారు చర్య తీసికొనుట కొరకు వారు స్థిరపడియుండాలని వారిని అభ్యర్థించినాడు (2 పేతురు 2:1-3; 3:3).

వారి శుద్ధమనస్సులను "రేపుటకు" అసలు గ్రహీతలకు పేతురు ఏమి వ్రాశాడో దానిని గూర్చి మన ధ్యానమందు తెలిసికొని ప్రతిబింబించుటకు సహాయపడునట్లు పై నున్న చార్టు ఇవ్వబడినది. ఆ చార్టునందు దాఖలు చేయబడిన శుద్ధ వేదాంతములు మరియు నైతికతలనందు వారు అవగాహన పొంది నాటబడియున్నారు (2 పేతురు 1:12-16). పరిశుద్ధ సువార్తను ప్రకటింపని ప్రజల కొరకు వారిని సిద్ధపరచుటకు అతడు రెండు పత్రికలు వ్రాశాడు. వారి స్వార్థపూరిత ఉద్దేశములను బట్టి వారు మరొక సువార్తను ప్రకటిస్తారు-అయితే మరొక సువార్తలేదు (2 కొరింథీ. 11:4; గలతీ. 1:6-12; 2 పేతురు 2:1-3).

సర్వ ప్రపంచమునందలి క్రైస్తవులు అను శీర్షిక క్రింద ఏమి జరుగుతుందో దానిలో అధిక భాగమును నేడు 2 పేతురు 2.వ. అధ్యాయములో పేతురు గుర్తించిన ప్రజలు నియంత్రిస్తున్నారు. అది మొదటి శతాబ్ధములో ప్రారంభమయి ఇప్పుడు అభివృద్ధి చెందుతూ ఉంది. పేతురు మూడవ అధ్యాయములో గుర్తించిన సందేహ వాదులు నేడు అనేక దేశములలో ప్రభుత్వములను, లోక రాజ్యములో మాధ్యమాన్ని (media) మరియు పబ్లిక్ స్కూళ్ళలో తరగతి గదులను నియంత్రిస్తు న్నారు. "క్రీస్తు నందు" ఆత్మసంబంధముగా ఏమి జరుగుతుందో దానిని వారునియంత్రించలేరు. యేసు సంఘమైన శరీరమునకు శిరస్సు మరియు దేవుడు "తన శత్రువులను తనకు పాదపీఠముగా చేయు వరకు" హెబ్రీ 1:13. ఆయన అధికారములో ఉంటాడు.

పై చార్టులో దఖలు చేయబడిన వేదాంతములు మరియు నీతిసూత్రములయందు క్రైస్తవులు విశ్వాసము కలిగి ఉంటారు. ఇది 1 పేతురు 1-3 అధ్యాయములలో కనుగొనబడిన సమాచారము యొక్క సంక్షేపము. క్రీస్తు శరీరమునకు బయట ఏమి జరుగుతుందో దానిని క్రైస్తవులు అడ్డుకొనలేరు. కాబట్టి దేవుని రాజ్యమును వ్యాపింప జేయుటకు మరియు దేవుని ఏర్పరచబడిన పిల్లలముగా మన పౌరసత్వమును వ్యాపింప జేయుటకు మన ప్రభావిత ప్రాంతములలో మన సమయమును, శక్తిని వినియోగించ వలెను (ఫిలిప్పీ. 2:14-16; 3:20, 21). మనకు ప్రాభల్యములేని స్థలములలో పరిస్థితులను గూర్చి మనం ప్రార్థించవచ్చును మరియు అలాంటి చోట్ల మంచి చేయుటకు మన బలమును దుర్వినియోగపరచకూడదు. అయినప్పటికి, "మన నిరీక్షణను గూర్చి" మనము నిశబ్ధముగా ఉండకూడదు మరియు మనమింకా యేసు క్రీస్తు శిష్యులముగా చెప్పుకొనవలెను (లూకా 8:21; 9:23-26, 57-62). అపొస్తలులుగా వారి తర్ఫీతులో భాగముగా ఇశ్రాయేలీయులకు సువార్త ప్రకటించుట కొరకు ఆయన పండ్రెండు మందిని పంపియున్నాడు. దేవుని రాజ్యసువార్తతో ప్రజలను ప్రభావితము చేయలేని స్థలములలో వారి సమయమును, శక్తిని దుర్వినియోగపరచగూడదని వారికి ఆజ్ఞాపింపబడినది (లూకా 9:5). ఆయన వారికి "మీ పాద దూళిని దులిపివేయుడి"అని ఆజ్ఞాపించియున్నాడు. క్రైస్తవులు అదే చేయాలి తమ్మును తాము బయలుపరచు కొంటున్న ప్రజలను మనం సంపాదించవలెను. వారు వీధులలో తిరిగి సువార్త ప్రకటిం చేలా మనము చేయవలెను. సంఘ భవనములకు వెలుపల ఒక్కసారి కూడ సువార్త వినని ప్రజలున్నారు.

మనము దేవుని కుమారులుగా మన గుర్తింపునందు ఎదుగుతుండగా, మనము ఆశా నిగ్రహమును అభివృద్ధి చేసికొనవలెను. మనము మన చిత్తమును దేవుని చిత్తమునకు లోబరచుకొనవలెను. మనము మన రక్షణలో ఎదుగుచుండగా క్రీస్తునందలి మంచి జీవితమును మనము ఆనందిస్తాము. మనము క్రీస్తు శరీరము నందు  పనిజేస్తాము కాబట్టి మనము బయట ఉన్న అబద్ధ బోధకులను, వ్యాపార బోధకులను మరియు నాస్తికులను ప్రక్కన పెట్టగలము (1 కొరింథీ 5:12). దుష్ట ప్రపంచము నందు సంఘము స్థాపించబడినది అయితే లోకములోని దుష్ట ప్రజలు "క్రీస్తునందు" ఉన్న పరిశుద్ధులతో సహవాసము కలిగియుండరు. గలతీ. 1:4; రోమా 16:17-19; 2 యోహాను 9-11 చూడండి. క్రైస్తవులు రక్షణలో ఎదుగుచుండగా పేతురు 1 పేతురు 2:2-6లో ఏర్పాటు చేసిన మన గుర్తింపులో ఎదుగుతాము; "అయితే మీరు చీకటిలోనుండి ఆశ్చర్యకరమైన తన వెలుగులోనికి మిమ్మును పిలిచిన వాని గుణాతిశయములను ప్రచురము చేయు నిమిత్తము." "పాపులను వెదకి రక్షించుటకు" లూకా 19:10. మనము ఆయన కార్యములో యేసుతో కూడ చేరుటకు ధైర్యము గల వారమగుదుము.

జాబితా తయారు చేసికొనిన తరువాత ఆత్మీయ జీవిత యోగ్యతలనేకము క్రైస్తవులు మన విశ్వాసమునకు కలుపుతూ ఉంటారు. పేతురు ఇలా చెప్పాడు; "ఇవి మీకు కలిగి విస్తరించిన యెడల అవి మన ప్రభువైన యేసుక్రీస్తును గూర్చిన అనుభవజ్ఞాన విషయములో మిమ్మును **సోమరులైనను నిష్ఫలులైనను** కాకుండ చేయును" 2 పేతురు 1:5-8. సాతాను రాజ్యములోనుండి దేవుని పిల్లలను పిలుచుటకు యేసు సువార్తీకరణ కార్యక్రమములో చేరుటకు క్రైస్తవులు, సంఘములన్ని తమ ధైర్యమును కోల్పోయినప్పుడు, వారు సాధారణముగా ఇతర కార్యక్రమములవైపు వారి ఆసక్తిని పెంచుకొంటారు. ఒక గుంపులో కలియు ప్రయత్నములో వారు గుర్తింపు పొందిన ఒక మత వ్యక్తిచుట్టూ తిరుగుతారు (యోహాను 5:44; 1 కొరింథీ. 1:11, 12). కొందరు తాము కూడుకొనుటకు, దానిలో కేవలం సహవాస కూడికలు నిర్వహించుటకు మహా అద్భుతమైన భవనములు నిర్మించు ఆసక్తిని పెంచుకొంటారు. కలసి సహవాసముగా ఆహారము తీసికొనుట ఆ గుర్తింపు యొక్క ఐక్యతకు సహకరించవచ్చును. వారు వారములో మొదటి రోజు యేసు సిలువ మరణమును జ్ఞాపకము చేసికొనుటకు కూడుకొనినప్పటికి, తమ సొంత సమాజములో తప్పిపోయిన ప్రజలకు "సిలువ వేయబడిన యేసుక్రీస్తును" ప్రకటించుటకు ఆయన ప్రణాళికలో చేరే ధైర్యము గాని, ఆశ గాని వారు కలిగియుండకపోవచ్చును (1 కొరింథీ. 2:2). పైన చెప్పిన కార్యక్రమ ములు ఆరాధన పరిచర్యలకు, హెచ్చరికలకు విలువైనవైయుండవచ్చును; కాని అది యేసుక్రీస్తు యొక్క కార్యక్రమము కాదు. ఆదివారపు ఉదయకాలపు ఆరాధన పరి చర్యను యోగ్యమైనదిగా చేయుటకు ఆయన రాలేదు. ఆయన పని "బీదలకు సువార్త ప్రకటించుట, చెరలోనున్న వారికి విడుదల, గ్రుడ్డి వారికి చూపును ప్రకటించుట, నలిగినవారిని నడిపించుట, ప్రభువు హితవత్సరము ప్రకటించుట" (లూకా 4:18,19). ప్రపంచము జనాభాతో నిండిపోతుంది, వారికి దేవుని ఆదరణ ఎంతో అవసరము. గ్రహీతలకు ఈ లేఖనములు ఎలాంటి అర్థమును ఇచ్చినదో గ్రహించుటకు, దయచేసి రెండవ భాగము, రెండవ పాఠమునందలి చారిత్రక మరియు సాహిత్యపరమైన విశ్లేషణను పునర్వీక్షించగలరు. ఇప్పుడు మనము మన కొరకు ఇవ్వబడిన భావమును అర్థము చేసికొనుటకు చూచుచున్నాము.

## పాఠము

ఈ పాఠము కొరకైన వాక్యభాగమును పేతురు అలంకార ప్రశ్నతో పరిచయం చేసినాడు: "మీరు మంచి విషయములో ఆసక్తి గలవారమైతే, మీకు హానిచేయు వాడెవడు?" 3:10-12లో ఇంతకు ముందు కీర్తనలు 34:12-16 యొక్క నెరవేర్పునకు అతడు స్పందిస్తుండగా, అతడు తన అలంకారిక ప్రశ్నకు జవాభిస్తూ వ్యక్తిగత సువార్త అంశములోనికి మనలను నడిపించినాడు. 1 పేతురు 3:8, 9లో అతని సంక్షేప ప్రకటనలో చెప్పిన "ఆశీర్వాదమునకు వారసులు" అను

మాటను వివరించుటకు అతను కీర్తన యొక్క కొంత భాగమును వినియోగించినాడు. వారసత్వము అను మాట kleronomeo అను గ్రీకు మాట నుండి తర్జుమా చేయబడినది. దాని అర్థము పొందు లేక "నీ సొంతమునకు పొందు." క్రీస్తు శరీరమందు మనము పని చేస్తూఉండగా బహుశా అతడు క్రైస్తవులు "మన సొంతమునకు పొందు" ప్రస్తుత "వారసత్వ ఆశీర్వాదములను" సూచిస్తూ ఉండి ఉండవచ్చును. అయితే, ఇది నిత్య సహవాసము; నిత్య స్వాస్థ్యము (1 పేతురు 1:23). "తుదకు మీరు ఏక మనస్కులై యొకరి సుఖ దుఃఖములయందు ఒకరు పాలుపడి...యుండుడి" అను ప్రార్థనతో, వివిధ దృశ్యములలో క్రైస్తవుల విధేయతను గూర్చి దీర్ఘమైన సంభాషణను పేతురు ముగించినాడు.

ఈ పాఠము కొరకైన లేఖన భాగమునందలి దీర్ఘసంకీర్ణ ఆలోచన యొక్క ధ్యానము లోనికి మనము ప్రవేశించుచుండగ, మనము పేతురు ఆలోచన సరళితో అడుగు వేయుటకు జాగ్రత్తగా ఉండవలసిన అవసరమున్నది. సువార్తకు సంబంధించి ఈ లేఖనము మనకు ఏమి అర్థమిస్తున్నదో మనము చూస్తున్నాము. 14.వ. వచనములో పేతురు మరొక లోతైన అంశమును పరిచయం చేసినాడని దయచేసి గమనించండి. "మీరొకవేళ నీతి నిమిత్తము శ్రమపడినను మీరు ధన్యులే." మనము తరువాత పాఠములో "ఆశీర్వాదమునకు వారసులు" అను విషయమును ధ్యానించు దుము. ఈ వాక్యము యొక్క ప్రారంభ భాగము కీర్తన యొక్క కొన్ని భాగములకు స్పందించుట వలన, మన గ్రంథము ఎలా స్పందిస్తుందో ఆలోచన చేద్దాము:

| కీర్తన | వాక్య భాగము/గ్రంథము |
|---|---|
| "మేలునొందుచు బ్రతుక గోరువాడెవడైన నున్నాడా?" | మంచి దినములు చూడగోరు మనము "మంచిని ప్రేమంచవలెను" 13వ. సువార్త ప్రకటించుట మంచి ప్రవర్తన 15,16వ. యేసు నీతి ప్రవర్తనను మన మను సరిస్తాము 18 వ. |
| "చెడ్డమాటలు పలుకకుండ" | క్రైస్తవులు "సాత్వికముతోను, గౌరవము తోను" సువార్త ప్రకటిస్తారు. మనమప్పు డప్పుడు దూషించినప్పటికి సువార్త ప్రకటి స్తాము. 15, 16వ |
| "కీడు చేయుట మాని మేలు చేయుము" | ఆదాము, హవ్వలు దేవుని నిబంధను మీరుట వలన మంచి చెడులకు సంబం ధించి మన మనస్సాక్షులు ప్రభావితము చేయబడినవి. ప్రజలు మనలను దూషిం చినప్పటికి మనము శుద్ధ మనస్సాక్షి గలిగి స్పందిస్తాము. 16వ |
| "యెహోవా దృష్టి నీతిమంతుల మీద ఉన్నది | "దేవుని చిత్తమాలాగున్న యెడల కీడు చేసి శ్రమ పడుట కంటె మేలు చేసి శ్రమ పడుటయే బహు మంచిది." 17వ. |
| దుష్టుల ప్రార్థన దేవుడు వినడు. అయితే ఆయన యెవడును నశింపవలెనని యిచ్ఛ యింపక, అందరు మారుమనస్సు పొందవలెనని కోరుచున్నాడు" 2 పేతురు 3:9 | ఏలయనగా, మనలను దేవుని యొద్దకు తెచ్చుటకు, అనీతిమంతుల కొరకు నీతి మంతుడైన క్రీస్తు శరీర విషయములో చంపబడి" 18వ. "దేవుని విషయము నిర్మలమైన మనస్సాక్షి నిచ్చు ప్రత్యుత్తరమే" 21వ. |

పేతురు తన దీర్ఘ సంభాషణనందు క్రైస్తవుల వ్యక్తిగత సువార్త యొక్క అంశమును పొందు పరచినాడు. దానిలో అతడు అనేక వేదాంతములను గూర్చి గ్రహీతల మనస్సులను "పురికొల్పి నాడు." ఈ వేదాంతములు సిలువపై యేసు మరణమును గూర్చిన కృప బోధలు. వీటివలన విశ్వాసులైన మారుమనస్సు పొందిన పాపుల మనసస్సాక్షులు నీటి బాప్తిస్మమునందు శుద్ధిపరచ బడినవై యుంటాయి.

దేవుని కుడి పార్శ్వమునకు పునరుత్థానుడైన యేసు, అక్కడ "రాజుగా, రక్షకుడుగా" నిలిచి యున్నాడు (అపొ. కార్య. 5:31). రాజు అనగా, "దూతలమీదను, అధికారుల మీదను, శక్తుల మీదను అధికారము పొందినవాడు" 1 పేతురు 3:22. ఆయన ఆజ్ఞలను అనుసరించుటకు, మంచి ప్రవర్తనను నిర్వర్తించుటకు, ఆయన మన రాజుగా క్రైస్తవులు "న్యాయముగా తీర్పు తీర్చు దేవునికి తన్ను తాను అప్పగించు కొనెను. మన పాపముల విషయమై చనిపోయి, **నీతి విషయమై జీవించునట్లు**, ఆయన తానే తన శరీరమందు మన పాపములను మ్రాను మీద మోసికొనెను" 1 పేతురు 2:23, 24. "కాబట్టి దేవుని చిత్త ప్రకారము బాధపడువారు సత్‌ప్రవర్తనగలవారై, నమ్మకమైన సృష్టికర్తకు తమ ఆత్మలను అప్పగించుకొనవలెను" 1 పేతురు 4:19. మన స్నేహితులతో, పొరుగువారితో, బంధువులతో "మీలో ఉన్న నిరీక్షణను గూర్చి మిమ్మును హేతువడుగు ప్రతివానికి" సువార్త చెప్పుట, మన రాజైన యేసుక్రీస్తు యొక్క పనిలో క్రైస్తవులు పనిచేయు విధానమవుతుంది. (వ.15, 16). కొన్నిసార్లు, దేవుడు వారి కొరకు సిద్ధపరచిన సువార్తకు శత్రువులైన ప్రజలు ఆయన పనిలో పెట్టబడతారు. మనము "వారి బెదరింపునకు భయపడకూడదు, కలవరపడకూడదు" 1 పేతురు 3:14. యేసు తన పనిని నడిపిస్తున్నందువలన, దేవుడు తన పరిశుద్ధాత్మ ద్వారా మనతోనుండుట వలన, క్రైస్తవులు బెదిరింపును ఎదుర్కొను ధైర్యము కలిగి ఉంటారు.

**రక్షకుడు** అనునది యేసుక్రీస్తు యొక్క యాజకత్వ పనిని సూచిస్తున్నది. ఆయన ప్రధాన యాజకుడు. ఆయన స్వరక్తము క్రైస్తవుల కొరకు పాపపరిహారార్థబలి. ఈ కృప మనకు "జీవముతో కూడిన నిరీక్షణ"ను ఇస్తుంది (1 పేతురు 1:3, 4). రోమా 3:24-26 నందలి కరుణాధారము, హెబ్రీ 9:5 నందలి కరుణాపీఠముతో పని చేయు టలో సమానార్థకముగా ఉన్నది. ఈ రెండు మాటలు hilaskomai అను గ్రీకు మాట నుండి తర్జుమా చేయబడినవి. సిలువపై యేసుక్రీస్తు రక్తము యొక్క బలినందు క్రైస్తవుల విశ్వాసము చూచినప్పుడు ఈ విధముగా దేవుడు సంతోషిస్తాడు. విశ్వాసము ద్వారా నీతిమంతులుగా తీర్చబడుట అను బోధయొక్క పని ఇది. ఇది క్రైస్తవుల "విశ్వాసము పరిపూర్ణమవుట"కు మాత్రమే పనిజేస్తుంది (యాకోబు 2:22, 23). "ఆయన (యేసు) మన అపరాధముల నిమిత్తము అప్పగింపబడి, మనము నీతిమంతు లముగా తీర్చబడుటకై లేపబడెను" రోమా 4:25. క్రైస్తవుల నూతనజన్మ యొక్క ఫలితము మరియు ప్రస్తుతము మనము విశ్వాసము ద్వారా నీతిమంతులుగా తీర్చ బడటము. "దేవుని విషయము నిర్మలమైన మనస్సాక్షినిచ్చు ప్రత్యుత్తరమే" 1 పేతురు 3:21. ఈ పాఠమునందు మన ఆసక్తి, మంచి మనస్సాక్షి మంచి సువార్త ప్రకటనకు ఎలా సంబంధించి ఉంటుంది అనేది.

రోమాలోని పరిశుద్ధులకు ఇవే కృపా బోధలను వివరముగా తెలిపిన తరువాత, అపొస్తలుడైన పౌలు, "దేవుడు మన పక్షమునుండగా మనకు విరోధియెవడు?" అని ప్రశ్నించినాడు (రోమా 8:31). మన గ్రంథము యొక్క ప్రారంభవచనములలో పేతురు ఇదే ప్రశ్నను అడిగియున్నాడు. నేడు దేవుడు క్రైస్తవులను ఇదే ప్రశ్న అడుగుచున్నాడు. "మీరు మంచి విషయములో ఆసక్తి గలవారైతే మీకు హానిచేయువాడెవడు? పేతురు ప్రశ్నను అభినందించుటకు మొదట మన సొంత మనస్సాక్షి క్రియను బట్టి తమ్మును తాము దుష్టులుగా ఖండించుకొనిన ప్రజలతో మనలను మనం చూచుకొనవలసిన అవసరం ఉన్నది. మన మానసిక న్యాయసభలో, అపరాధభావమును బట్టి సరిగా పని చేయని మన మనస్సాక్షితో మనం విడిచిపెట్టబడతాము (రోమా 2:15). మూడవ అధ్యాయములో మేలు, కీడులను పేతురు ఎంత తరచుగా వాడినాడో దయచేసి గమనించండి (ఆది 3:22). ఆ తరువాత, ఈ సంకీర్ణ ఆలోచన ముగింపునందుఅతడు నోవాహును, జల ప్రవాహమును పరిచయము చేసినాడు. "దానికి సాదృశ్యమైన బాప్తిస్మము ఇప్పుడు మిమ్మును రక్షించుచున్నది; అదేదనగా శరీర మాలిన్యము తీసి వేయుట కాదు గాని యేసుక్రీస్తు పునరుత్థాన మూలముగా దేవుని విషయము నిర్మలమైన మనస్సాక్షి నిచ్చు ప్రత్యుత్తరమే" 1 పేతురు 3:21.

నోవహు ఓడ కట్టుచున్న సమయమునందు చెరలో ఉన్న కొన్ని అవిధేయ ఆత్మలకు యేసు బోధను పేతురు వివరించలేదు; కాబట్టి, "జిజ్ఞాస పూరిత ప్రశ్నల"లో జీవించుటకు ఇష్టపడు వారి కొరకు మనము ఈ అంశమును విడిచి పెట్టుదుము. నీళ్ళు ఎలా రక్షిస్తున్నాయి అను విషయమును కథలో భాగముగా పేతురు విశదపరచి నాడు. నీళ్ళు జలప్రవాహములో నశించిన ప్రజలకు, రక్షింపబడిన నోవహు కుటుంబమునకు మధ్య విభజన రేఖగా పనిజేస్తుంది. నోవహు కథలో నీళ్ళను పేతురు బాప్తిస్మ మునకు గుర్తుగావాడినాడు. అపొ. కార్య. 8:12, 34-39; 16:31-34; 22:14-16; రోమా 6:5-10). బాప్తిస్మమునందు క్రైస్తవులు పొందు దీవెన, మన క్రొత్త జన్మనందు చివరి క్రమము మనము శుద్ధ మనస్సాక్షే కాక మంచి మనస్సాక్షి కలిగియున్నాము. అదే మనము కలిగి ఉన్నది (వ. 21). agothos అను గ్రీకు మాట నుండి తర్జుమా చేయబడినది. మనము ప్రయోజనకరమైన మనస్సాక్షి కలిగియున్నాము. దయచేసి "కొరింథీయులకు వ్రాయబడిన పత్రికలు" అను శీర్షికగల నా పుస్తకమునందు నాలుగవ  భాగము "పరిపక్వత గల మనస్సాక్షి పని చేసే విధానము" అను రెండవ పాఠమును మరల చూడండి.

పరిపక్వత చెందిన ప్రజలు మంచి, చెడు అని అనుకొనిన జాబితాతో మంచి మనస్సాక్షి పనిచేస్తుంది. మనము ఈ రెండు జాబాతాలను మన జ్ఞాపక శక్తిలో భద్రపరచుకొంటాము. యేసు శిష్యులముగా మనము మంచి చెడు అని అనుకొనిన దానిని మనము సొంతముగా దేవుని వాక్యము చదువుట ద్వారా నేర్చుకొని నిరంతరం మెరుగు పరచుకొంటాము. మన ప్రవర్తన మంచిదైనట్లయితే, మన మంచి మనస్సాక్షి మనకు "ముందుకు సాగు సంకేతము"ను ఇస్తుంది. బలహీన మనస్సాక్షి తప్పు సంకేతమును ఇస్తుంది (1 కొరింథీ. 8:7, 8). ఈ వ్యక్తి ప్రవర్తనను గూర్చి మంచి ఏదో, చెడు ఏదో అను దానిని గూర్చి చెడిన మనస్సాక్షి గందరగోళ సంకేతములను పంపుతుంది. "దేవుని ఎరుగుదుమని వారు చెప్పుకొందురు గాని,... తమ క్రియల వలన ఆయనను ఎరుగ మన్నట్టున్నారు" తీతు. 1:16. మన ప్రవర్తన చెడ్డదైనట్లయితే, మంచి మనస్సాక్షి "ఆగు" అనే సంకేతాన్ని ఇస్తుంది. మనము ఆగక పోయినట్లయితే మనము అపరాధ భావము కలిగిన మనస్సాక్షి కలిగి ఉంటాము.

అపరాధము ప్రజల యొక్క ముఖ వర్చస్సును దొంగిలిస్తుంది. ఆదాము, హవ్వలు మంచి చెడులు ఎరిగిన తరువాత దేవుని యెదుట దాగుకొన్నట్లు, అపరాధ భావము గల ప్రజలు దేవుని నుండి దాగుకొన కోరుకొంటారు (ఆది. 3:8,22). మన మనస్సాక్షి యొక్క స్థితి సాధారణముగా దేవునితో మన సన్నిహిత సంబంధమును రూఢిపరుస్తుంది. దేవునితో క్రైస్తవుల సన్నిహిత సంబంధము అతని, ఆమె ధైర్యపు స్థాయిని నిశ్చయిస్తుంది. మన ధైర్యము, మన వ్యక్తిగత సువార్త ఎంతవరకు చేస్తామో దానిని నిశ్చయపరుస్తుంది. ఆదాము నిబంధన మీరినప్పుడు, మన అంతరంగ పురుషునిలో భాగముగా ప్రజలం దరూ ఏమి పొందియున్నారో అను సంభాషణనందు పేతురు వ్యక్తిగత సువార్తను యాదృచ్ఛికముగా పొందుపరచలేదు. పరిపక్వత చెందిన ప్రజలందరము మన మన స్సాక్షులలో అపరాధ సమస్యను కలిగియుండుటవలన, మన పాపము యేసును సిలువకు పంపినది (రోమా 5:12; హెబ్రీ. 9:14).

మన ప్రవర్తనను గూర్చి మన మనస్సాక్షులలో అపరాధములేని ప్రజలు ధైర్య వంతులు. దేవుని పరిశుద్ధాత్మతో మనము సహవాసము చేయుటవలన దేవుని సన్నిధి మనతో ఉన్నది కాబట్టి మరణము సమస్య కానే కాదు (2 కొరింథీ 13:14). పరిశుద్ధాత్మ క్రైస్తవులతో సహవసించినట్లుగా యేసు బలిగా అర్పింపబడక పూర్వము, దేవుని ప్రజలతో సహవసించలేదు. జంతువుల రక్తము మనస్సాక్షి నుండి పాపమును తీసి వేయలేదు (యోహాను 7:37-39; హెబ్రీ. 10:1-3). క్రైస్తవులు మరణ భయము లేని వారు. మన పునరుత్థానము మరియు నూతన శరీరమునందలి విశ్వాసము ద్వారా మన మనస్సులయందు మన సొంత మరణమును గూర్చిన విషయమును పరిష్కరించి నాము (రోమా 8:10, 11). మన ప్రభువు, రక్షకుడు సాతాను నుండి మరణాధికారమును తీసికొనియున్నాడు (హెబ్రీ 2:14, 15).

కాబట్టి, విశ్వాసులైన క్రైస్తవులు "మీరు మంచి విషయములో ఆసక్తి గలవారైతే మీకు హానిచేయువాడెవడు?" అను పేతురు ప్రశ్నకు జవాబు కలిగియున్నారు. మనము మంచి చేయుటకు మరణభయమును మన ధైర్యమును దొంగిలింపనివ్వకూడదు. మనకు భద్రతను గూర్చిన అవసరత ఉన్నది, అయితే పునరుత్థానమునందు, మరియు క్రొత్త శరీరమును గూర్చిన వాగ్దానమునందు ఉన్న మన విశ్వాసము, మన భౌతిక మరణమును మనము అంగీకరించేలా చేయాలి. మనము భయపడతాము; అనగా భయంకరమైన పరిస్థితుల పట్ల మనము మర్యాద కలిగిఉంటాము. మంచి చేయుట లోని మన సంతోషమును దొంగిలించుటకు మన భయమును మనము అనుమతిం చము. అనేక సందర్భములలో క్రైస్తవులు సువార్త ప్రకటించినప్పుడు పాపులు హాని చేయరు. మన నిరీక్షణను వారితో పంచుకొన్నప్పుడు మన ఇరుగు పొరుగు వారు మన బంధువులు మనకు హాని చేయరు; కాబట్టి, మంచిచేయుట నుండి మనలను వేరుగా నుంచు భయకారణము లోకములో ఎక్కడో లేదు; అది మన మనస్సులలో హృదయములలో ఉంది. మన నిరీక్షణను గూర్చి ఇతరులకు చెప్పుట ద్వారా క్రైస్తవులు దీవెనలను స్వతంత్రించుకొంటారు. మన మాటలు వినువారు కూడ నిత్యదీవెనలు స్వతంత్రించుకొంటారు. మంచి చేస్తున్నందుకు పాపి మనకు హాని చేసినట్లయితే, మనమింకా దీవెనలు కలిగి ఉంటాము. "మీరొక వేళ నీతి నిమిత్తము శ్రమపడినను మీరు ధన్యులే" (వ. 14). తరువాత పాఠములో, మనము మంచి చేసినప్పుడు, శ్రమ నుండి కలుగ ఆత్మీయ ఎదుగుదల యొక్క ఆశీర్వాదములను పరిశీలించుదుము. ఈ పాఠము యొక్క వాక్య భాగము యొక్క దైవిక సంక్షేపము కొరకు దయచేసి తీతు. 3:3-8 చదవండి.

## చర్చ కొరకైన ప్రశ్నలు

1. ఈ పాఠము యొక్క వాక్యభాగము ఒక అలంకారిక ప్రశ్నను కలిగి ఉన్నది; అది "మీరు మంచి విషయములో ఆసక్తిగలవారైతే, మీకు హానిచేయువాడెవడు?" దాని అర్థము వారికి తెలుసని పేతురు అనుకొంటున్నాడు. జవాబేమిటి?
2. ఈ వాక్య భాగమునకు సంబంధించి కీర్తనలోని వాక్యము ఎలా ముందుగా వెళుతుంది? మనకు మంచి చేస్తున్న ప్రజల వలన మన జీవితములలో రోజు ఎలా ప్రభావితమవుతుంది? మనము మంచిచేసినప్పుడు మన ఆత్మీయ జీవితములను ఎంత మెరుగు పరుస్తుంది? "మంచి" అను మాట యొక్క భావమేమి?
3. దూషణ మనముందు పోతున్నట్లయితే, దూషకులకు సువార్తికులు ఎలా స్పంది స్తారు? సువార్తీకరణ యొక్క నిర్వచనముగా మన నిరీక్షణను పంచుకొనుట పని చేస్తుందా?

4. దేవుని వాక్యమైన బైబిలునందు కలిగియున్న సంగతులు వ్రాసిన ప్రజలు తరచుగా ఒకే వాక్యములో మేలు కీడులను/ మంచి చెడులను గూర్చి ఎందుకు మాట్లాడి నారు?

5. శ్రమ పొందుట జీవితములో ఒక భాగము - ఆత్మీయ ఎదుగుదలకు ప్రయోజనకరమైన విధమును వివరించుము.

6 రాజుగా యేసు పాత్ర ఆయన ఇంకా “నశించిన దానిని వెదకి రక్షించుట”లో (లూకా 19:10) నడిపిస్తున్నాడని సూచిస్తుందా? ఆయన జట్టులో ఆయన భూమి మీద కొంతమందిని కలిగి ఉన్నాడా? వారెవరు?

7. రక్షకునిగా యేసుపాత్ర మనము “మేలు చేయుటకు ఆసక్తి” కలిగియుండునట్లు, క్రైస్తవులను స్వతంత్రులుగా ఎలా చేస్తుంది?

8. నోవహును గూర్చిన పేతురు కథ సువార్తీకరణ కొరకు ఆయన గురికి ప్రయోజనకర ముగా ఎలా ఉంటుంది? కథలో ఏ భాగమును అతడు వివరించలేదు? ఒకవేళ మనము శ్రేష్ఠమైన సువార్తీకరణ చేసినట్లయితే, మనస్సాక్షిలో నుండి అపరాధము తీసివేయబడుట మంచి సువార్తీకుడగా ఉండుటకు ఎలా సంబంధించి ఉంటుంది?

9. దయచేసి పాఠమునందలి చివరి పరిచ్ఛేదమును (paragraph) చదవండి. అనేక భయములకు ఆధారము ఏమిటి? ఎవరైనా హాని చేస్తారను భయమునకు బదులు క్రైస్తవులు మంచి చేయుటలో ధైర్యమును ఎందుకు కొనసాగించగలరు? తన నిరీక్షణను పంచుకొనుటలో పొరుగు వారి నుండి క్రైస్తవులు హాని పొందారని మనమెంత తరచుగా వింటాము? జీవితములో శ్రేష్ఠమైన దీవెనను మననుండి ప్రజలెలా దొంగిలిస్తారు?

10. నిరంతర సువార్తీకరణ ప్రణాళికను నిర్వహించుటకు లేక నిర్వహించకుండుటకు సంఘములు నిర్ణయించుకొనునట్లు యేసు స్థానమిచ్చియున్నాడా? నిరీక్షణ లేని ప్రజలతో మన నిరీక్షణను పంచుకొను ఎన్నిక వ్యక్తిగతముగా క్రైస్తవునికి ఉన్నదా?